క్లుప్తంగా

పెద్దదోర్నాల ఎంపీడీఓగా విజయ

పెద్దదోర్నాల: పెద్దదోర్నాల ఎంపీడీఓగా ఎస్.విజయ సోమవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. కొంత కాలంగా శ్రీశైలం ప్రాజెక్టులోని ఐటీడీఏ కార్యాలయంలో ఏఓగా బాధ్యతలు నిర్వహించిన ఆమె పదోన్నతిపై ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. పెద్దదోర్నాల ఇన్‌చార్జి ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన నాసర్‌రెడ్డి ఈఓఆర్డీగా కొనసాగనున్నారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ విజయను జెడ్పీటీసీ సభ్యురాలు డుమావత్ లతా చంద్రకాంత్‌నాయక్, వైఎస్సార్ సీపీ మండల నాయకులు చంద్రకాంత్‌నాయక్ కలిశారు.

ఎంపీడీఓగా శ్రీనివాసమూర్తి

కొనకనమిట్ల: మండల ఎంపీడీఓగా అద్దంకి శ్రీనివాసమూర్తి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నూతన ఎంపీడీఓను ఈఓపీఆర్డీ జనార్దన్, మండల కార్యాదర్శుల సంఘం అధ్యక్షురాలు రాజకుమారి, మండల పరిషత్ కార్యాలయ ఉద్యోగులు, కార్యదర్శులు కలిసి శాలువాతో సన్మానించి, అభినందించారు.

వ్యవసాయాధికారిగా వెంకటేశ్వర్లు

తర్లుపాడు: మండల నూతన వ్యవసాయాధికారిగా టి.వెంకటేశ్వర్లు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. జేడీఏ కార్యాలయంలో టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈయన బదిలీపై తర్లుపాడు వచ్చారు. మండలంలోని అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఏఓకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. గతంలో ఏఓగా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీపై బాపట్ల వెళ్లారు. అలాగే డిప్యూటీ తహసీల్దార్‌గా ఇబ్రహీం ఖలీల్ సోమవారం విధుల్లో చేరారు. తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఈయన కొమరోలు నుంచి బదిలీపై తర్లుపాడులో నియమితులయ్యారు.

కెనరా బ్యాంకు మేనేజర్‌గా ధర్మసాయి

తాళ్లూరు: కెనరా బ్యాంకు మేనేజర్‌గా పసుపులేటి ధర్మసాయి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన మేనేజర్ ఆరీఫ్ చెన్నై బదిలీ కావడంతో నెల్లూరు జిల్లా సూళ్లూరిపేట బ్రాంచిలో పనిచేస్తున్న పసుపులేటి ధర్మసాయి తాళ్లూరుకు బదిలీపై వచ్చారు.

గంగమ్మ జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే

అర్ధవీడు (కంభం): మండలంలోని దొనకొండ గ్రామంలో సోమవారం జరిగిన గంగమ్మతల్లి జాతరలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని పలు ఎరువులు, విత్తనాల దుకాణాలపై స్థానిక వ్యవసాయ సంచాలకుడు డా.బాలాజీనాయక్, ఏఓ విజయభాస్కర రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కన్యకా పరమేశ్వరి ఎరువుల దుకాణంలో రికార్డులు సక్రమంగా లేవని గుర్తించారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలందించాలి

అర్ధవీడు (కంభం): ప్రభుత్వం అందించే పథకాలు ప్రతి ఒక్క చెంచు లబ్ధిదారులకు అందేలా చూడాలని ఐటీడీఏ శ్రీశైలం ప్రాజెక్టు అధికారి డా బి.రవీంద్ర అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రీడ్స్ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధి హామీ పథకంలో చెంచులకు జాబ్‌కార్డులు అందించిన తర్వాత వారంలో వారికి పనులు కల్పించాలని ఎన్‌ఆర్‌ఈజీఎస్ సిబ్బందిని ఆదేశించారు. తమ పొలాలు అన్యాక్రాంతమవుతున్నాయని చెంచులు ప్రాజెక్టు అధికారి దృష్టికి తీసుకురాగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం వస్త్రాలు, పత్తి విత్తనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ గోపాల్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్ల సేవలు అమూల్యం

- పురస్కారాల ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే కేపీ



మార్కాపురంలో వలంటీర్లతో ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: వలంటీర్ల సేవలు అమూల్యమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయంలో 16 నుంచి 20వ సచివాలయం పరిధిలోని వలంటీర్లను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పతకాలు, అభివృద్ధి ఫలాలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని సూచించారు. మున్సిపల్ చైర్మెన్ చిర్లంచర్ల బాలమురళీకృష్ణ మాట్లాడుతూ.. మున్సిపాలిటీ పరిధిలో వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ఇంకా అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే గుర్తించాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మహబూబ్ సుబాని, మున్సిపల్ వైస్ చైర్మన్లు షేక్ ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్ షేక్షావలి, వార్డు ఇన్చార్జిలు రోజ్‌లీడియా, కరీ ముల్లా, నాగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

■ **పొదిలి రూరల్:** ప్రభుత్వ పథకాలను ప్రతి ఇంటికి చేరవేయడంతో వలంటీర్ల సేవలు మరువలేనివని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పొదిలి మండలం ఏలూరు సచివాలయాలం పరిధిలో మూడు రోజులపాటు జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతమైన సందర్భంగా కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంపిణీ చేశారు. అనంతరం త గ్రామ వలంటీర్లకు పురస్కారాలు అందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ పి.శ్రీకృష్ణ, ఈఓఆర్డీ రాజశేఖర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, కసిరెడ్డి రమణారెడ్డి, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి, ఎస్‌కే నూర్జహాన్ బేగం, జిల్లా కార్యదర్శి గొలమూరి చెన్నారెడ్డి,మాజీ కన్వీనర్ జి శ్రీనివాసులు, కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ గుజ్జుల రమణారెడ్డి, గిరిబాబురెడ్డి, కె.సుబ్బారావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పొదిలిలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

కొనుగోలు కేంద్రాలతో రైతులకు గిట్టుబాటు ధర



పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

- పసుపు కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఎమ్మెల్యే అన్నా రాంబాబు

గిద్దలూరు రూరల్: పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో రామాపురం సహకార సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు చేతుల మీదుగా పసుపు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల రైతులను ఆర్థికంగా ఆదుకునే అవకాశాలున్నాయన్నారు. పసుపు కింటా రూ.6.850 ప్రకారం కొనుగోలు చేస్తారని చెప్పారు. రైతులకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించే ఏకైక ప్రభుత్వం జగనన్న ప్రభుత్వం అని అన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, జెడ్పీటీసీ బుడతా మధు, వైస్ ఎంపీపీ నోవెల్, వ్యవసాయశాఖ అధికారులు విజయభాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాష, వైఎస్సార్ సీపీ నాయకులు మదిరె నెమిలిరెడ్డి, సీఆర్‌ఐ మురళి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

దర్శి: రైతులకు న్యాయం చేసే దిశగా పనిచేయాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు కే బాలాజీ నాయక్ సూచించారు. స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ఎనిమిది మండలాల ఏవోలతో సోమవారం సమావేశం నిర్వహించారు. బాలాజీ నాయక్ నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా దుశ్శాలువాలు, పూలమాలలతో ఏవోలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా బాలాజీనాయక్ మాట్లాడుతూ నిర్దేశించిన ప్రకారం రైతులకు రోజువారీ ప్రణాళికలు ఏర్పాటు చేసుకుని విత్తనాలు, పంటలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విత్తనాలను రైతులకు చేర్చడంలో ముందంజలో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో దర్శి మండల వ్యవసాయాధికారి బాలకృష్ణనాయక్, పొదిలి ఏవో జైలుద్దీన్, కొనకనమిట్ల ఏవో ప్రసన్న రంగలక్ష్మి, దొనకొండ ఏవో లక్ష్మీనారాయణ, కురిచేడు ఏవో మధుబాబు, తాళ్లూరు ఏవో ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



బాలాజీనాయక్‌ను సన్మానిస్తున్న ఏవోలు

జగనన్న పాలనలో అభివృద్ధి పరుగులు

- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

కొనకనమిట్ల: జగనన్న పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోందని, దేవుని దయ, ప్రజల ఆశీస్సులతో 2024లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే వస్తారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. వాగుమడుగు పోలేరమ్మ తిరునాళ్ల సందర్భంగా ఆదివారం రాత్రి గ్రామ వైఎస్సార్ సీపీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నాలుగు విద్యుత్ ప్రభలపై మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసుల రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. ప్రజలకు పోలేరమ్మతల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసిన ఎంపీటీసీ పెన్నెబోయిన కృష్ణవేణి కోటయ్యయాదవ్ బొరిగొర్ల బాలయ్యయాదవ్, పోలయ్యయాదవ్, చిందె నాగేశ్వరరావు, కాలె రమణయ్య, డి.మాల కొండయ్య, అంబోరి వెంకటేశ్వర్లు, గ్రామపార్టీ కార్యకర్తలను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు, దొనకొండ ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, సొసైటీ చైర్మన్ కామసాని వెంకటేశ్వరరెడ్డి, మాజీ ఎంపీపీ ఉడుముల రామనారాయణరెడ్డి, సర్పంచ్‌లు కమలాకర్, పాలూరి లక్ష్మిసాంబ వెంకటేశ్వర్లు, ఎస్సీసెల్ కార్యదర్శి చిరుగూరి కోటేశ్వరరావు, పాతకోట శ్రీనివాసులరెడ్డి పాల్గొన్నారు.



ప్రభపై మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ

యోగాతో రాజయోగం

తాళ్లూరు: యోగాతో రాజయోగం వస్తుందని యోగా శిక్షణ నిపుణుడు శ్రీరామ్ గురూజీ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా విద్యానికేతన్ స్కూల్‌లో సోమవారం ఉచిత యోగా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ్ గురూజీ మాట్లాడుతూ యోగాతో దీర్ఘకాలిక వ్యాధులు సైతం అంతమవుతాయని చెప్పారు. మనసు, శరీరం అనుసంధానమే యోగా లక్ష్యమని చెప్పారు. యోగాతో పొందిన ప్రయోజనాలను ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు వివరించారు. వైస్ ఎంపీపీ ఐ.వెంకటేశ్వరరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ఐ.రమాదేవి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ జిల్లా సంయుక్త కార్యదర్శి ఐ.వెంకటరెడ్డి, కేవీ పాలెం జేసీఎస్ కన్వీనర్ కొర్రపాటి విష్ణు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

నీళ్ల విరేచనాలపై అప్రమత్తంగా ఉండాలి

ముండ్లమూరు: వేసవిలో నీళ్ల విరేచనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ప్రవీణ్‌కుమార్ సూచించారు. మండలంలోని మారెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీళ్ల విరేచనాల నిరోధక పక్షోత్సవాలపై సోమవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేసవిలో ఎండ తీవ్రతకు చర్మం తడి ఆరుతూ ఇబ్బందికరంగా ఉంటుందన్నారు. ఎండకు బయట తిరగడం వలన బాడీ డీహైడ్రేషన్ అయి విరేచనాలయ్యే ఇబ్బందులు ఉంటాయన్నారు. ప్రతి గ్రామంలో ఆరోగ్య సిబ్బంది అవగాహన పెంచాలన్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రం ఆవరణలో మొక్కలు నాటారు. ఆయా కార్యక్రమాలలో సీహెచ్‌ఓ వెంకట్రావు, హెచ్‌ఈ కేపీ రాజు, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

నీళ్ల ధర తగ్గించాలని సబ్ కలెక్టర్‌కు వినతి

మార్కాపురం: పట్టణంలో మినరల్ వాటర్ ధరలు తగ్గించాలని కోరుతూ సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో స్పందన కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్చార్జి పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ సేథు మాధవన్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఎండా కాలం కావడంతో ప్రజల అవసరాన్ని ప్లాంట్ల యజమానులు సొమ్ము చేసుకుంటున్నారని, కూలింగ్ వాటర్ క్యాన్ ధర రూ.20 నుంచి రూ.30కు పెంచారని, రూ.10 బిందెను రూ.15 చేశారని, వాటర్ మాఫియాను అరికట్టాలని కోరారు. కాగా స్పందనలో సబ్ కలెక్టర్ పలువురు అర్జీలను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు చిన్నయ్య, లక్ష్మి, పైడిమర్రి రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

భక్తి శ్రద్ధలతో ధ్వజ, విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు

గిద్దలూరు రూరల్: మండలంలోని తిమ్మాపురంలో అష్టోత్తర శివలింగ, ఆంజనేయస్వామి, గణపతి, నాగదేవత, నవగ్రహ, అంకాలమ్మ, పోతురాజు, నందీశ్వర, నారాయణస్వామి, ధ్వజ శిఖర, కలశ, స్థిర విగ్రహప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యే అన్నా రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమరావతి కోటిశివలింగాల మఠం శివస్వామీజీ శివ లింగాల ప్రతిష్టమహోత్సవంలో పాల్గొన్నారు. 108 అడుగుల ఎత్తు ఉన్న ఆంజనేయస్వామి ముందు ధ్వజ స్తంభం ప్రతిష్ట మహోత్సవాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మనోజ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు కామూరి రమణారెడ్డి ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు కోటా నరసింహులు, నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకటసుబ్బయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.



ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం తిలకిస్తున్న భక్తులు

చదువుతో పాటు క్రీడలు అవసరం



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న నిర్వాహకులు

మార్కాపురం: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అవసరమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఎస్‌వికెపి కళాశాల గ్రౌండ్‌లో గత 25 రోజులుగా రాయల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవి క్రీడల శిక్షణ తరగతుల ముగింపు సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ నాసరయ్య, కోచ్ డీకే రహ్మతుల్లా మాట్లాడుతూ.. దాదాపు నెల రోజులపాటు 115 మంది విద్యార్థులకు ఫుట్‌బాల్, వాలీబాల్ తదితర క్రీడల్లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. అనంతరం శిక్షణలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వివిధ క్రీడల కోచ్‌లు కాశీరావు, రజనీష్, గంగాధర్, శశిధర్‌రెడ్డి, రామకృష్ణ, పీఈటీ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కోడి రామమూర్తి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో..

కోడి రామమూర్తి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో వేసవి క్రీడ, నటశిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం రాత్రి స్థానిక జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సంస్థ కార్యదర్శి కాళంగి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన వేడుకల్లో కలనూతల జెడ్పీ హెచ్‌యం సుధాకర్ ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సుమారు 125 మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు సంస్థ కార్యదర్శి తెలిపారు. కార్యక్రమంలో జిల్లా బాక్సింగ్ కోచ్ వేణు, వాసవి వనిత క్లబ్ వ్యవస్థపకులు గోళ్ల వరలక్ష్మి, కాంట్రాక్టర్ బి.వెంకటేశ్వరరెడ్డి, కోచ్‌లు రామకృష్ణ, మహేష్, వంశీకృష్ణ, వెన్నా కళ్యాణ్, గంగిశెట్టి కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బోదకాలు బాధితులకు మెడికల్ కిట్‌లు పంపిణీ

గిద్దలూరు రూరల్: పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో సోమవారం బోదకాలు వ్యాధిగ్రస్థులకు సోమవారం మెడికల్ కిట్స్ పంపిణీ చేశారు. 24 మంది వ్యాధిగ్రస్థులకు టబ్బు, డెటాల్ బాటిల్, మాస్క్, అయింట్‌మెంట్, పలురకాల వస్తువులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌మన్ వెంకటసుబ్బయ్య, కమిషనర్ రామకృష్ణ, వైద్యులు డా.మధు, డా.నాయబ్ రసూల్, డా.భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఐసీఐసీఐ బ్యాంక్ జాబ్ మేళా

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో 7వ తేదీ ఉదయం 10 గంటలకు సాధన డిగ్రీ కళాశాలలో ఐసీఐసీఐ బ్యాంక్ జాబ్ మేళా నిర్వహిస్తునట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.మధుసూదన్ శాస్త్రి సోమవారం తెలిపారు. రిలేషన్‌షిప్ మేనేజర్ పోస్టులకు డిగ్రీ విద్యార్హత కలిగి 26 ఏళ్లలోపు నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో తమ అర్హత సర్టిఫికెట్లతో హాజరుకావచ్చని, రాత పరీక్ష, హెచ్‌ఆర్ రౌండ్, వ్యాసరచన ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

ఘనంగా పోలేరమ్మ విగ్రహ ప్రతిష్ఠ

దర్శి: మండలంలోని కట్టశింగన్నపాలెం గ్రామంలో పోలేరమ్మ, పోతురాజుస్వామి, నాగేంద్రస్వామి విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. మూడు రోజులుగా నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పాఠశాలలకు జగనన్న విద్యాకానుక కిట్లు

త్రిపురాంతకం: జగనన్న విద్యాకానుక స్టాక్ కిట్లు పాయింట్ నుంచి పాఠశాలలకు పంపిణీ కార్యక్రమాన్ని ఎంఈఓ కె తులసిమల్లికార్జున నాయక్ ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయుడు టి.రాజశేఖరరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: మండలంలోని అన్ని పాఠశాలకు జగనన్న విద్యా కానుక కిట్లను పంపిణీ చేస్తున్నట్లు ఎంఈఓ మస్తాన్‌నాయక్ తెలిపారు. గతానికి భిన్నంగా పాఠశాలలు తెరిచే లోపే కిట్లను అన్ని పాఠశాలకు పంపిణీ చేస్తున్నామన్నారు.

మార్కాపురం టౌన్: పాఠశాలల ప్రారంభం రోజునే విద్యార్థులకు జగనన్న విద్యా కానుకల కిట్లను అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని ఎంఈఓ రామ్‌దాస్‌నాయక్ తెలిపారు. సోమవారం ఎంఈఓ కార్యాలయంలో ఆయన మండల పట్టణ పరిధిలోని ప్రాథమికోన్నత, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, మున్సిపల్ పాఠశాలల హెచ్‌ఎంలకు జేవీకే కిట్లు అందించారు.

తాళ్లూరు: జగనన్న విద్యా కానుకలను విద్యార్థులకు సకాలంలో అందించాలని ఎంఈవో జి.సుబ్బయ్య హెచ్‌ఎంలకు సూచించారు. స్థానిక మండల రిసోర్స్ కేంద్రంలో సోమవారం హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. విద్యార్థులకు రాగిజావ ఇవ్వడానికి వచ్చిన గ్లాసులను విద్యార్థుల సంఖ్యను బట్టి తీసుకోవాలని సూచించారు. నాడు-నేడు పనుల పురోగతిపై చర్చించారు. ఇతర అంశాలపై పాఠశాలల వారీగా సమీక్షించారు.

జనరల్ నోటీస్

ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, పొదిలి గ్రామ కాపురస్తుడు అయిన ఒగ్గు మూర్తిరాజు కుమారుడు ఒగ్గు హేమరాజు అను వారు మాకు ఇచ్చిన వివరముల మేరకు యావన్మందికి ఈ క్రింది విధంగా తెలియజేయడమైనది.

దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని మా క్లయింటు అయిన ఒగ్గు హేమరాజు పొదిలి గ్రామ కాపురస్తులైన యాదాల సుబ్బరామయ్య భార్య యాదాల చెంచుసుబ్బమ్మ వద్ద నుండి తేది: 06-07-2017న రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ దస్తావేజు నెం. 2207/2017 ద్వారా పొంది స్వాధీనానుభవములో ఉన్నారు. సదరు యాదాల చెంచుసుబ్బమ్మ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని లోగా ఓ.బలిశెట్టి సుబ్బరత్నమ్మ వగైరాల వద్ద నుండి రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.513/1997 ద్వారా కొనుగోలు చేసియున్నారు. అయితే తేది: 25-05-2023న పొదిలి ఆర్.టి.సి బస్టాండ్ దగ్గర సదరు ఒరిజినల్ లింకు దస్తావేజు నెం.513/1997ను పోగొట్టుకొనియున్నారు. సదరు విషయమును తెలుపుతూ తేది: 01-06-2023న పేపర్ ప్రకటనను ఇచ్చియున్నారు. మా క్లయింటు పొదిలి పోలీసు వారికి సదరు విషయమును తెలుపుతూ ఫిర్యాదు చేసియున్నందున పోలీసు వారు తేది: 01-06-2023న సదరు దస్తావేజు దొరకలేదని పేర్కొంటూ సర్టిఫికెట్‌ను ఇచ్చియున్నారు. కావున ఎవరైనా సదరు దస్తావేజును ఉపయోగించి ఎటువంటి దస్తావేజులు వగైరాలు సృష్టించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికిన యెడల దిగువ అడ్రసులో ఇవ్వగలరు. ప్రస్తుతం మా క్లయింటు ముత్తూట్ హోమ్ ఫైనాన్స్ (ఇండియా) లిమిటెడ్, ఒంగోలు బ్రాంచి నందు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిపై లోనును తీసుకొనబోవుచున్నారు. కావున మా క్లయింటు తీసుకొనబోవు లోను గురించి గానీ, సదరు లింకు దస్తావేజు అయిన రిజిస్టర్డ్ విక్రయ దస్తావేజు నెం.513/1997 గురించి గానీ ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్న యెడల ఈ రోజు నుండి 7 రోజుల లోపు తమ అభ్యంతరములను వ్రాత పూర్వకముగా తగు ఆధారములతో మాకు తెలుపవలెను. లేనియెడల ఎవరికి ఎటువంటి అభ్యంతరములు లేవని భావించి మా క్లయింటు లోను తీసుకొనెదరు. తదుపరి వచ్చు అభ్యంతరములు మా క్లయింటును గానీ, బ్యాంకు / ఎన్.బి.ఎఫ్.సి.ని గానీ బద్ధపరచజాలవని తెలియజేయడమైనది.

షెడ్యూలు: ప్రకాశం జిల్లా - మార్కాపురం డి.పొదిలి స.రి., పొదిలి మండలం, పొదిలి గ్రామ పంచాయితీ, పొదిలి గ్రామ సర్వే నెం.257రు దాఖలా 14వ వార్డు పాత పోస్టాఫీసు వీధిలోని డోర్ నెం.14/75-1రు గల స్లాబు వేయబడిన మిద్దె ఇల్లుపై అంతస్థులకు హద్దులు : తూర్పు: యాదాల జయప్రద వగైరాల ఇల్లు, దక్షిణం: పంచాయితీ రోడ్డు, పడమర: భూమా సుబ్బారావు (కాంట్రాక్టర్ సుబ్బారావు) గారి ఇల్లు, ఉత్తరం : భూమా సుబ్బారావు (కాంట్రాక్టర్ సుబ్బారావు) గారి ఇల్లు.

ఈ హద్దులోని 136 చ.గ.ల స్థలమున్నూ ఇందులో 932.36చ.అ.లలో క్రింది అంతస్తున్నూ, 932.36చ.అ.ల మొదటి అంతస్తున్నూ, 407.5 చ.అ.లు రెండవ అంతస్తున్నూ సమస్త ఈజ్‌మెంట్ హక్కులతో సహా...

ఒంగోలు
తేది: 03-06-2023

బొజ్జా సురేంద్ర చక్రవర్తి, కుమ్మరకుంట సుమతి
అడ్వకేట్స్, దేవుడుచెరువు, ఒంగోలు. సెల్: 9848440105.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

తర్లుపాడు: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సోషల్ ఫారెస్ట్ డీఎఫ్‌ఓ సునీత అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం జగన్నాథపురంలో ఎఫర్ట్, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. అనంతరం మానవహారం నిర్వహించి ప్రజలతో ప్రతిజ్ఞ చేయించి మొక్కలు నాటించారు. ఫారెస్ట్ అధికారులు శ్రీకాంత్‌రెడ్డి, విజయకుమారి, ప్రత్యూష, రిలయన్స్ ప్రతినిధి బాబూరావు, ఎఫర్ట్ ఈడీ మోహన్‌రావు, ఏపీజీబీ మేనేజర్ రామకృష్ణ, సర్పంచ్ వెంకటరెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మార్కాపురం: విద్యార్థులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మున్సిపల్ చైర్మన్ సీహెచ్ బాలమురళీకృష్ణ అన్నారు. పర్యవరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని కళాశాల రోడ్డులో డివైడర్ల మధ్య ఆయన మున్సిపల్ డీఈ సుభాని, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాయబ్ రసూల్‌తో కలిసి మొక్కలు నాటారు. స్థానిక కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల కరెస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో పర్యవరణ ర్యాలీ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, ఏఓ ప్రభాకర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్‌అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్‌లో పర్యావరణ దినోత్సవ వేడుకలను విద్యాసంస్థల చైర్మెన్ వెన్నా హనుమారెడ్డి ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషా ఈశ్వరన్ కళాశాల హెచ్‌ఓడీలు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పొదిలి: పర్యావరణాన్ని పరిరక్షించుకోవటం అందరి బాధ్యత అని నగర పంచాయతీ కమిషనర్ డానియేల్ జోషెఫ్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పొదిలిలో ర్యాలీ నిర్వహించారు. పెద్ద బస్టాండ్‌లో పర్యావరణంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో అటవీ అధికారులు, ఏఎన్ఎం విజయ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

■ **కొనకనమిట్ల:** మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని స్థానిక పీహెచ్‌సీ వైద్యుడు ఎస్వీ బాలయ్య పేర్కొన్నారు. సోమవారం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యశాల ఆవరణలో పలు రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫ్యామిలీ డాక్టర్ సురేఖ, జ్యోతి, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కల్లం సుబ్బారెడ్డి, అటవీశాఖ అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

పచ్చదనానికి ప్రాధాన్యత ఇవ్వాలి

దర్శి: పచ్చదనానికి ప్రాధాన్యత ఇచ్చి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఆర్.లోకనాథం కోరారు. స్థానిక డిగ్రీ కళాశాలలో సోమవారం మొక్కలు నాటారు. కో ఆర్డినేటర్ జే సురేష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సావిత్రి, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నగేష్ పాల్గొన్నారు.

త్రిపురాంతకం: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శ్రీసత్యసాయి సేవ సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సత్యనారాయణరెడ్డి , గ్రామసర్పంచ్ పొన్న వెంకట లక్ష్మి, ఎస్సై జీవీ సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

కురిచేడు: పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతిఒక్కరి బాధ్యతని జెడ్పీటీసీ సభ్యుడు నుసుం వెంకటనాగిరెడ్డి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో జిల్లా సోషల్ ఫారెస్టు అధికారి, మండల ప్రత్యేక అధికారి పీ సునీత ఆధ్వర్యంలో సోమవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, వైద్యాధికారి పీ ప్రవీణ్, సర్పంచ్ కేశనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీలు బుల్లం వెంకటనర్సయ్య, కానాల శివారెడ్డి, ఆవుల లక్ష్మీవెంకటరెడ్డి, ఎఫ్ఆర్వో శ్రీకాంత్ రెడ్డి, డీఆర్వో ప్రత్యూష, ఎఫ్ఎస్‌వో శివ, ఎస్సై ఎం.దేవకుమార్, ఇన్‌చార్జ్ ఈవోఆర్డీ నరేష్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి చాంద్‌బీ తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో...

తాళ్లూరు: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని మండల వ్యవసాయాధికారి ప్రసాదరావు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా తూర్పుగంగవరంలో జీవనోపాధుల సంఘం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణపై మహిళలకు అవగాహన కల్పించి మొక్కలు నాటించారు. ప్రకృతి సాగు మండల ఇన్‌చార్జి నరసింహులు, వీఏఏ సుమ, ఐసీఆర్ పి.రమేష్ పాల్గొన్నారు.

పర్యావరణ దినోత్సవ ర్యాలీ

గిద్దలూరు రూరల్: అటవీశాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ వై.వి.నరసింహారావు మాట్లాడుతూ పర్యావరణాన్ని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ర్యాలీ అనంతరం అటవీశాఖ కార్యాలయం ఆవరణలో అటవీశాఖ సిబ్బందికి మెడికల్ క్యాంప్ నిర్వహించారు. కార్యక్రమంలో రేంజి ఆఫీసర్లు కుమార్‌రాజా, జీవన్‌కుమార్, మధుప్రియ, సౌజన్య, డీఆర్‌ఓలు వంశీక్రిష్ణ, బాలాజీనాయక్, ఎఫ్‌ఎస్‌ఓలు రంగారెడ్డి, రామానాయుడు, ఎఫ్‌బీఓలు చాంద్, చంద్రశేఖర్‌రెడ్డి, ఏబీఓలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

దర్శి: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని దర్శి మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పువ్వల మిట్టలో ఫారెస్ట్ బీట్ అధికారి అసుర ద్వారా మహిళలకు మొక్కలు పంపిణీ చేశారు. పట్టణంలో పర్యావరణంపై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. కేవీకేలో మిల్లెట్స్, ఫుడ్ మేళా నిర్వహించి ఆవరణలో మొక్కలు నాటారు. పర్యావరణ చిత్రాలను ప్రదర్శించారు. మార్కెట్‌యార్డ్ చైర్మన్ వైవీ సుబ్బయ్య, కేవీకే ప్రోగ్రాం కో ఆర్డినేటర్ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ప్రకృతి సమతుల్యతను కాపాడాలి

బేస్తవారిపేట: ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలని బిలీవర్స్ ఈస్టన్ చర్చి ఫాదర్ గుర్రం జాన్ బీ రంగయ్య అన్నారు. సోమవారం స్థానిక జంక్షన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అగస్టీన్, గుర్రం ఆనంద్, పాలుబాబు, రూత్‌ప్రశాంతిలు పాల్గొన్నారు.

విచ్చలవిడిగా ప్లాస్టిక్ వినియోగం

గిద్దలూరు రూరల్: ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం కోర్టు ఆవరణలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారాదానమ్మ మాట్లాడుతూ మనిషి జీవితం ప్లాస్టిక్‌తో మమేకమైందన్నారు. కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బార్ అధ్యక్షుడు యాసిన్ బాష, న్యాయవాదులు తిరుమల ప్రసాదు, దస్తగిరి, సిద్దయ్య, రంగమోహన్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కంభం: పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉందని ఎంపీపీ చేగిరెడ్డి తులశమ్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో మస్తాన్‌వలి, ఈవోపీఆర్డీ విజయలక్ష్మి, కందులాపురం, హజరత్‌గూడెం సర్పంచులు బత్తుల తిరుపాలమ్మ(రజని), మహబూబ్‌పీరా, సెక్షన్ ఆఫీసర్ ప్రభాకర్ రావు, బీట్ ఆఫీసర్ ఇమ్రాన్, సిబ్బంది పాల్గొన్నారు. కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.

పోలేపల్లిలో 300 మొక్కలు...

దొనకొండ (దర్శి టౌన్): మండలంలోని పోలేపల్లి గ్రామంలో రిలయన్స్ ఫౌండేషన్, ఎఫర్ట్ సంస్థ సంయుక్తంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం 300 మొక్కలు నాటారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. రిలయన్స్ సంస్థ ప్రతినిధి బాబూరావు, గ్లోరి పాల్గొన్నారు.